ఏయూ దూరవిద్య కేంద్రం సంచాలకునిగా ఆచార్య విజయ్ మోహన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకునిగా ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సీనియర్ ఆచార్యులు ఎస్.విజయ్ మోహన్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య విజయ్ మోహన్‌ని విభాగ ఆచార్యులు, ఉద్యోగులు అభినందించారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం: హోం మంత్రి అనిత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్.కే బీచ్‌లో నగర పోలీసులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళీమాత మందిరం నుండి వై.ఎం.సి.ఏ వరకూ నిర్వహించిన ఈ అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్‌తో పాటుగా అడిషనల్ కలెక్టర్ (ఇన్‌చార్జి) మయూర్ అశోక్, టి.డి.పి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కీరప్ప, డి.సి.పి(క్రైమ్స్) వి.వెంకట రత్నం, డా ఎస్.విజయ్ కుమార్, ఏ.డి(డ్రగ్స్) నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు, హెూం గార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడారు. రాష్ట్రంలో గంజాయి ఇతర డ్రగ్స్ రాష్ట్రంతో పాటుగా నగరంలో పూర్తిగా నిర్వీర్యం చేయాలని, అందుకు వెంటనే అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేసి తగు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలిపారు. అందుకు అనుగుణంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమూలంగా అరికట్టే చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర హోం మంత్రిగా వంగలపూడి అనిత మాట్లాడుతూ హోం మంత్రిగా ఛార్జ్ తీసుకున్న మరుక్షణం నుండి రాష్ట్రంలో గంజాయి ఇతర డ్రగ్స్ సమూలంగా లేకుండా చేయాలని అడుగులు వేస్తున్నానని, విశాఖను అద్భుత నగరంగా అభివర్ధిస్తారని, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దామని, అది పోలీసులతో పాటుగా ప్రతీ వ్యక్తి, విద్యార్థి, యువత, ప్రజలందరూ అందరం తమ వంతుగా సహకరించి, పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలు పట్ల పూర్తి అవగాహన చేయాలని యువత, విద్యార్థులు వీటికి దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలని, ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు చేశామని తెలిపారు.

విశాఖ కలెక్టరేట్: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందితో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిచేస్తామని డీఆర్వో, అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి బి.ఎస్.దేవ్ ప్రసాద్, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాలు, వాటి అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒత్తిడి వల్ల, ఆకర్షణ వల్ల, వైఫల్యాల నుండి పారి పోవాలనే కాంక్ష వల్ల, యవ్వనంగా కనిపించాలని కోరిక వల్ల యువత మత్తు పదార్థాల బారిన పడుతున్నట్లు తెలియజేశారు. వీటిని వాడడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, చిన్న వయసులోనే మృత్యువాత పడతారని, హింస, అత్యాచారాలు, దొంగతనాలు సమాజంలో పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, అంజలీదేవి, నదియా, సంధ్యారాణి నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లిన్ అభినందించారు.

భీమిలి: మత్తుని ఆపకపోతే బ్రతుకు చిత్తు అయిపోతుందని డైట్ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో బుధవారం జరిగిన ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. యవ్వన ప్రాయంలో అనేకమంది, అనేక రకాలైన మత్తు పదార్థాలకు అలవాటు పడిపోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన చేసుకుని, తమ కుటుంబాలలో సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు ప్లకార్డులతో 'మత్తు వద్దు- చదివే ముద్దు', సే నోటు డ్రగ్స్, 'మత్తు వదలరా - జీవితమే ముద్దురా' అనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం నాయుడు, సీనియర్ అధ్యాపకులు ఎల్.సుధాకర్, జిజిఎస్ నాగేశ్వరరావు, గొట్టేటి రవి, అధ్యాపకులు సీఏ సోమయాజులు, యం.మహాలక్ష్మి, జె.మాధవి, ఎస్.త్రినాధరావు, పి.హరిణి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న అనిల్ రావిపూడి బృందం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి బృందం దర్శించుకుంది. వీరికి సహాయ కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్, సూపరింటెండెంట్ వి.శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని తమ తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చేయించారు. స్వామివారి పాదాల చెంత వారు తీసుకువచ్చిన నూతన చిత్ర కథను ఉంచారు. దర్శనం అనంతరం అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పిదప అనిల్ రావిపూడి విలేకరులతో మాట్లాడుతూ వెంకటేష్‌తో ఎఫ్ 2, ఎఫ్ 3 చేశామని మళ్లీ ఆయనతో ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ఎక్స్ వైఫ్, ఎక్స్ కాప్ పాత్రలుగా క్రైం, యాక్షన్, కామెడీ కలిపి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా జులై, ఆగష్టు నెలలో షూటింగ్ ప్రారంభించి, 2025 సంక్రాంతికి తీసుకొస్తామన్నారు.

సచివాలయంలో కూటమి నేతల చిత్రపటాలు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో గొట్టిపల్లి సచివాలయంలో అధికారుల సమక్షంలో బుధవారం కూటమి నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేశారు. టీడీపీ మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, ఎర్ర బన్నీ,

జనసేన పార్టీ ఆనందపురం మండల ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా పనులు చెయ్యటానికి ముందుకు వస్తుందని, గతంలో కాకుండా పంచాయతీలో ప్రతి ఒక్క సమస్యని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ కృష్ణ, సుంకర శివ, దొంతల శ్రీరామ్, బంటుపల్లి బంగారు నాయుడు, చుక్క రామస్వామి, చుక్క గురు నాయుడు, జనసేన నాయకులు జాన అప్పలకృష్ణ, తాడివాడ ప్రశాంత్ కుమార్, ఇల్లాపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపథ్‌ను నిరసిస్తూ ప్రదర్శన

విశాలాంధ్ర - గాజువాక : కేంద్ర ప్రభుత్వం 2022 జూన్ 14 న ప్రవేశ పెట్టిన అగ్ని పథ్‌ను రద్దు చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం గాజువాక మోహిని థియేటర్ కూడలి నుంచి పాత గాజువాక కూడలి వరకు ఏ. ఐ.వై.ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కెంగువ అచ్యుతరావు, వై.రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022 జూన్ 14న అగ్ని పథ్ నియామకాలకు శ్రీకారం చుట్టి అదే సంవత్సరం సెప్టెంబర్ నుంచి అమలు చేసిందని విమర్శించారు. ఈ పథకం కేవలం 4 ఏళ్ల పరిధిలో మాత్రమే ఉద్యోగాలు ఉంటాయని, దీని ద్వారా అగ్ని పథ్‌లో చేరిన యువత నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే అగ్ని పథ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వైజాగ్ డిఫెన్స్ విద్యార్థులు ఏ.ఐ వై.ఎఫ్ జిల్లా ప్రతినిధులు ఈశ్వర్‌రావు, ఎస్.శ్రీను, శివ పాల్గొన్నారు.

బైక్ దొంగలు, షాప్ చోరీ నిందితుల అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంలో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాల దొంగతనంతో పాటుగా షాపులు యొక్క సట్రాస్ తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను విశాఖ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. విశాఖ నగర పరిధిలో ఉన్న 13 పోలీస్ స్టేషన్లో వీరిపై కేసులు నమోదు అయినట్లు క్రైమ్ డిసిపి ఎం.వెంకటరత్నం తెలిపారు. బుధవారం సాయంత్రం కమిషనరేట్‌లో ఆమె ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ దొంగతనాల్లో ఏ 1 ముద్దాయిగా చిత్తారాపు అభిషేక్, ఏ2గా కింగం హరి గణేష్, ఏ3గా జువ్వల అశోక్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను విచారించగా 13 కేసుల్లో తాము దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారని, వారి వద్ద నుండి 6 సెల్ ఫోన్లు, 35,400 నగదు, 2 ద్విచక్ర వాహనాలు, ఒక కెమెరా, నేరం చేయడానికి పాల్పడిన ఇనుప రాడ్లను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి తెలిపారు. విశాఖ నగర ప్రజలు ఇలాంటి దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, షాపుల షట్టర్లు తాళాలు సక్రమంగా వేసుకోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిసిపి తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు క్రైమ్ విభాగం పోలీస్ అధికారులు కృషిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

రోడ్డు వెడల్పు చేయండి మహాప్రభో...

విశాలాంధ్ర - ఆనందపురం: రోడ్డు వెడల్పు కోసం అనేకసార్లు సోషల్ మీడియా ద్వారా తెలియజేసినప్పటికీ గత ప్రభుత్వం గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది అధికారులు ఎవరు పట్టించుకోలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆనందపురం రోడ్డు వెడల్పు చేసినట్టయితే ఆనందపురం గ్రామం నుండి వెళ్తున్నటువంటి లోపల దాదాపుగా ఏడు గ్రామాలు ఉన్నాయి. వాళ్లు వెళ్లాలంటే ఈ ఆనందపురం రోడ్డు మీదుగా వెళ్లాల్సి వస్తుంది. రోడ్డు వెడల్పు లేకపోవడం వల్ల ట్రాఫిక్ జామ్ అయి అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్కూల్ బస్సులు కూడా ఈ ఆనందపురం గ్రామానికి రావడానికి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కూడా నిరాకరిస్తున్నారు. ఆనందపురం రోడ్డు వెడల్పు తక్కువ అవడం వల్ల తమకు ఆనందపురంలో దాదాపు 20 నుండి 30 నిమిషాలు టైం పడుతుందని అందుకు ఊరికి మేము బస్సులు పంపమని స్కూల్ యాజమాన్యం తెలియజేస్తుంది. గత రెండు సంవత్సరాల నుండి జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్పా రాజశేఖర్ అనేకమార్లు గ్రామపంచాయతీ దృష్టికి గ్రామసభల్లోనూ, సోషల్ మీడియా ద్వారా అనేకసార్లు తెలియజేసినప్పటికీ కూడా అధికారులు రోడ్డు సమస్యను పరిష్కరించలేదని ఇప్పటికైనా పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

విశాఖ పోర్టులో అగ్నిమాపక వాహనాల ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు విశాఖపట్నం పోర్ట్ ఫైర్ సర్వీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం రెండు కొత్త అగ్నిమాపక వాహనాలను బుధవారం ప్రారంభించారు. ఈ ఆధునిక అగ్నిమాపక వాహనాలు, పోర్ట్ ఆటోమోటివ్ విభాగం పరిధిలో ప్రవేశపెట్టారు. ఈ వాహనాల ఏర్పాటు ద్వారా పోర్ట్ డాక్ పరిసర ప్రాంతాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు మరింత మెరుగవుతాయని, చెన్నైకు చెందిన ఎం/ఎస్. ఏబీఎస్ మెరైన్ సర్వీసెస్ లిమిటెడ్ నుండి ఈ అగ్నిమాపక వాహనాలను 7,00,92,000/- రూపాయల ఆర్డర్ విలువతో ఐదేళ్ల కాలానికి అద్దెకు తీసుకున్నారు. ప్రతి వాహనం యొక్క నెలవారీ అద్దె రేటు రూ. 5,84,100/-గా ఉంది. ఈ వాహనాలు వివిధ రకాల అగ్ని ప్రమాదాలను నివారిం చడానికి సర్వ సన్నద్ధంగా ఉంటాయి. ఇవి పోర్ట్ యొక్క అగ్నిమాపక సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరచడంలో దోహదపడతాయి. ఈ అగ్నిమాపక వాహనాలు కేవలం విశాఖపట్నం పోర్ట్ అవసరాలకు మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు సైతం అత్యవసర సమయాలలో తమ సేవలను అందిస్తాయి. అగ్నిమాపక వాహనాల ఏర్పాటువల్ల పోర్ట్‌లో మెరుగైన భద్రత ను కల్పించడంతోపాటు, కార్యకలాపాల సామర్థ్యాన్ని గణనీయంగా పెంపొందిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోర్ట్ విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి టి.వేణు గోపాల్ మీడియాకు తెలియజేసారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.50 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామివారి హుండి ఆదాయం రూ. 28 రోజులకు నగదు రూ.2,50,52,507 /- లు, సగటు ఆదాయం రోజుకు రూ : 8,94,732 /- లు లభించింది. స్వామివారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండిలో బంగారం 000-183-200-.గ్రాములు, వెండి 15 కెజిల 120 మిల్లి గ్రాములు, యు.ఎస్. ఏ 395 డాలర్లు, సింగపూర్ 79 డాలర్లు, మలేషియా 124 రింగేట్స్, కెనడా 50 డాలర్స్, విదేశీ కరెన్సీ భక్తులు సమర్పించినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. హుండి లెక్కింపులో దేవస్థానం సిబ్బందితోపాటు శ్రీహరి, శ్రీవారి సేవా సంస్థలు పాల్గొన్నాయని ఈఓ ఎస్ శ్రీనివాసమూర్తి తెలిపారు.

శ్రీ విద్యాంజలి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రభుత్వ నిబంధన పాటించకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పేరుతో వ్యాపారం చేస్తున్న శ్రీ విద్యాంజలి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో వెంకట లక్ష్మమ్మకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాబ్జి, ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ నర్సీపట్నంలో ఉన్న శ్రీ విద్యాంజలి పాఠశాల ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాల నిర్వహిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా నీట్, ఐఐటి ఫౌండేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తూ అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. కమర్షియల్ బిల్డింగ్‌లో నామమాత్రం ఫైర్ సేఫ్టీతో పాఠశాల నడుపుతూ అధిక ఫీజులు చేయడమే కాకుండా పాఠశాల బస్సులు కూడా సక్రమమైన ఫిట్‌నెస్ మెయింటైన్ చేయకుండా అధిక సంఖ్యలో విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఈ పాఠశాలను పర్యవేక్షించి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర - కె.కోటపాడు: రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగే విధంగా తమ సంఘం కృషి చేస్తుందని రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సప్పా శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మర్రివలస గ్రామంలో బుధవారం రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కలిగించారు. రైతులకు ఉన్న సమస్యలు, సాగులో లాభనష్టాలు, ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు తదితర వాటిపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా విత్తన సరఫరా పూర్తిస్థాయిలో జరగలేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతులకు 20 వేల రూపాయలు ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉద్యాన పంటల సాగు ఉన్నందున ఆధునిక పద్ధతిలో కూరగాయల సాగుపై అధికారులు దృష్టి సారించాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. వీటన్నింటిపై రైతులకు అవగాహన కలిగించి వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన రాయితీలకు కృషి చేస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సియాద్రి రవి, మండల కోఆర్డినేటర్ ఇల్లాకు రాము, గ్రామ కమిటీ సభ్యుడు ఈర్లే అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

చండీ సహిత మహా రుద్ర యాగం గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన, అత్యంత మహిమాన్వితమైన స్వయం భూ దేవాలయాల్లో ఒకటైన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ పురాణ సహిత గంగా సమేత గౌరీశ్వరాలయంలో జూలై 17 నుండి 20 వరకు జరగబోయే చండీ సహిత మహా రుద్ర యాగం నిర్వహిస్తున్నట్లు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలియజేసారు. సర్వేజనా సుఖినోభవంతు, లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ క్రతువుకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు బుదవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం డైరెక్టర్ల ఎన్నికలు వాయిదా

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని బైలుపూడి పాల సంఘంలో రెండు డైరెక్టర్ పదవులు ఖాళీ అవడంతో విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ పాల సంఘం వద్ద సభ్య రైతులతో ఎన్నికలు నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఇరు పార్టీల వారిని డైరెక్టర్లుగా ఎన్నిక కావడానికి చెరో పేరును ఇవ్వాలని కోరారు. దీంతో గత 15 సంవత్సరాల నుండి పాలసంఘం అధ్యక్షుడిగా నాగరాజు కొనసాగుతున్నారని ఈసారి టిడిపి తరపున గాడి అప్పారావుకు అవకాశం ఇవ్వాలని టీడీపీకి చెందిన జే.వెంకటరమణ కోరారు. అలాగే టిడిపి తరపున డైరెక్టర్‌గా నాగరాజు పేరును సూచిస్తున్నామని వైసిపి డైరెక్టర్ పేరును ఇవ్వాలని ఎంపీటీసీ గాడి నాగరత్నం ప్రసాద్ కోరారు. దీనికి టీడీపీకి చెందిన మరో వర్గం నాగరాజును వద్దని వాదించడంతో సమావేశం రసభసగా మారింది. ఎస్సై నారాయణరావు ఇరు వర్గాల వారిని శాంతింపచేశారు. అనంతరం రెండు డైరెక్టర్ పదవులకుగాను 12 మంది పేర్లను ఇచ్చారు. దీంతో ఎన్నిక వాయిదా పడింది. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ ఈ ఎన్నికలు నిర్వహణ తమ చేతుల్లో లేదని ఈ విషయాన్ని విశాఖ డెయిరీ యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంత వద్ద రహదారి జలమయం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో ప్రతి బుధవారం వారపు సంత జరుగుతుంది. కురిసిన వర్షం కారణంగా రోడ్డంతా జలమయం అయిపోయింది. సంత దగ్గర రోడ్డుకి ఆనుకొని అమ్మకానికి ఏర్పాటు చేసుకున్న చిన్నా సన్నకారు రైతులు కూరగాయలన్నీ రోడ్డుమీద నుంచి పారుతున్న నీటిలో కొట్టుకుపోతుండగా వాటిని ఏరి రోడ్డు పక్కన మరల అమ్మకానికి పెట్టారు. మరి కొంతమంది వ్యాపారులు సంత లోపల కూరగాయల అమ్మకం ఏర్పాటు చేసుకోగా సంతలో ఒక షెడ్డు కూడా లేకపోవడం వల్ల వర్షానికి కూరగాయలతో పాటు పప్పు దినుసులు ఇతర సామాన్లు కూడా తడిసి ముద్దయిపోయాయి. చిరు వ్యాపారులు అవడం చేత లబోదిబోమంటున్నారు. మండుటెండల్లో వర్షాలు పడినప్పుడు కూడా తమ పరిస్థితి ఇంతేనని వారు తమ బాధను వెళ్ళగక్కుకున్నారు. అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవట్లేదని కనీస వసతులు కూడా లేవని ఇప్పటికైనా తమ పరిస్థితిని చూసి చిన్న షెడ్డులు ఏర్పాటు చేయాలని వారు విన్నవించుకుంటున్నారు.

5వ వార్డులో 'నేను బడికి పోతా'

విశాలాంధ్ర - పీఎం పాలెం: జీవీఎంసీ 5వ వార్డు బొట్టవానిపాలెం, శివశక్తి నగర్, బోరవానిపాలెం ప్రాంతాలలో గల ఎంపీపీ స్కూల్లో ప్రభుత్వం చేపడుతున్న 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ముఖ్య అతిధిగా పాల్గొని స్థానిక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం మొల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంతవరకు పాఠశాలకు వెళ్లకుండా పనులకు వెళ్తున్న బాల కార్మికులు ఎవరైనా ఉంటే గుర్తించి పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే గ్రామస్తులు కూడా ఈ విషయంలో చొరవ చూపి పిల్లలందరూ పాఠశాలకు వెళ్లే విధంగా శ్రద్ధ చూపాలని, గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధించేవారని అలానే ప్రతి నెల జిల్లా స్థాయి అధికారులు అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి

మెరుగైన విజ్ఞానానికి, పాఠశాల అభివృద్ధికి తగు సలహాలు, సూచనలు చేసేవారని తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. పాఠశాలల అభివృద్ధి పేరుతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి కోట్లు కాజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకట రమణ, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, సరస్వతి, కంబపు కామరాజు, నమ్మి సూర్య అప్పారావు, రామకృష్ణ రెడ్డి, ముచ్చి రామునాయుడు, అన్నేపు రమణ మూర్తి, కొర్రాయి సురేష్, బొట్ట కనకరాజు, అన్నపూర్ణమ్మ, దల్లి రాజేష్, నమ్మి వాసు, మెడబోయిన మంగరాజు, నమ్మి గోపి, సర్వసిద్ధి సురేష్, వియ్యపు రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం కార్యదర్శులు శివ తదితరులు పాల్గొన్నారు.

కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషన్‌ను
పరిచయం చేసిన హాయర్ ఇండియా

విశాలాంధ్ర- విశాఖ సిటీ: భారతదేశంలో హోమ్ అప్లయన్సెస్ లో అగ్రగామి సంస్థగా ఉంది హాయర్ ఇండియా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల్ని భారతీయ వినియోగదారులకు అందించిన హాయర్ ఇండియా ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తూనే ఉంది. ఇక హాయర్ అప్లయెన్సెస్ ఇండియా, వరుసగా 15 ఏళ్లు గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్‌గా నెంబర్ వన్ గా ఉంది. అలాంటి హాయర్ ఇండియా అప్లయన్సెస్ నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన ఉత్పత్తి వస్తోంది. అదే కొత్త కినౌచి డార్క్ ఎడిషన్ ఎయిర్ కండీషనర్. వినూత్న సాంకేతికత మరియు ప్రీమియం సౌందర్యాల సంపూర్ణ కలయికతో ఈ ఉత్పత్తిని ప్రారంభించింది హాయర్ ఇండియా. వినియోగదారులకు అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందించడానికి ఈ క్యూరేటెడ్, కొత్త ఎయిర్ కండీషనర్ ను రూపొందించారు. 10 సెకన్లలో సూపర్‌సోనిక్ కూలింగ్, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ, హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ, ఇంటెల్లి కన్వర్టిబుల్ 7-ఇన్-1 లాంటి అధునాతన సాంకేతికతలు ఇందులో ఉన్నాయి. ఈ ఎయిర్ కండీషనర్ 1.6 మరియు 1.0 టన్ లలో లభిస్తుంది. ఇది అన్ని రిటైల్ ఛానెల్‌లలో అందుబాటులో ఉంటుంది. భారతీయ వినియోగదారుల కోసం వినూత్నమైన ఉత్పత్తులను అన్ని వేళలా అందించేందుకు కట్టుబడి ఉంది హాయర్ ఇండియా. రోజురోజుకి మారిపోతున్న వినియోగదారుల డిమాండ్లను తీర్చేందుకు నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కస్టమర్-ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి సారించి, బ్రాండ్ కొత్త లాంచ్‌తో వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందించడంపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా హాయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్.ఎస్ సతీష్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "హాయర్ ఇండియాలో, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం మా బాధ్యత. వినియోగదారుల రోజువారీ జీవితాన్ని తెలివిగా, సౌకర్యవంతంగా ఉండేందుకు వినూత్న పరిష్కారాలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉంది. అంతేకాకుండా చూడ్డానికి అందంగా రూపొందించబడిన ప్రీమియం ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదే సమయంలో పర్యావరణ వ్యవస్థను క్యూరేట్ చేయడంపై కూడా మేము దృష్టి సారించాము. వినియోగదారులకు కావాల్సిన అంశాలతో రూపొందించే ఆవిష్కరణలకు కట్టుబడి ఉంది. అందులో భాగంగానే కినౌచి డార్క్ ఎడిషన్ తో ఎయిర్ కండీషనర్ రూపొందించింది. ఈ ఎయిర్ కండిషనర్లు భారతదేశంలో తయారు చేయబడ్డాయి. అన్నింటికి మించి భారతీయ మార్కెట్ కోసం ఖచ్చితంగా రూపొందించబడ్డాయి. ఈ ఎయిర్ కండీషనర్‌తో, మేము అధునాతన ఫీచర్‌లతో కూడిన ప్రీమియం ఉత్పత్తిని వినియోగదారులకు అందిస్తున్నాము, వారు వేసవి వేడిని సమర్థత మరియు శైలి రెండింటితో ఎదుర్కోగలరని నిర్ధారిస్తాము అని అన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

- ఏపి ఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం

ద్రవ్యాల అలవాటును విడనాడదే విధంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తు పరుస్తూనే ఉన్నామని అన్నారు,చక్కని ఫలితాలు సాధనకు సమాజంలోని అందరూ చేయి,చేయి కలపాలని సీతారాం పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మాదక ద్రవ్యాలతో బాల్యం ఛిద్రం అవుతున్నట్టు అంశాలు రాష్ట్రంతో పాటు విశాఖ జిల్లాలో కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో వీటిని నిర్మూలించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు,ఎస్.ఈ.బి,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏ పి ఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన మాట్లాడుతూ బాల్యంలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఇలాంటి వారు జీవితాంతం వీటిపై ఆధారపడి వారి జీవితాలను ఛిద్రం చేసుకోవడమే కాకుండా వీరిలో అధిక శాతం మూత్ర పిండాలు,టీ.బి.వివిధ రకాల క్యాన్సర్లు,ఊపిరి తిత్తులు,గుండె,మెదడు జబ్బులతో పాటు వివిధ దీర్ఘ కాలిక వ్యాధులు తాండవిస్తున్నట్టు వైద్య నిపుణుల అభిప్రాయాలు వెల్లడిస్తున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంలో పిల్లలు దృష్టి అటువైపు ఎందుకు మరలుతున్నారో గమనించాలని అన్నారు,తల్లిదండ్రుల తగాదాలు,కుటుంబ సభ్యుల నిరాదరణ,స్నేహితుల ప్రోద్భలాలపై తమ పిల్లలని నిర్విరామంగా డేగ కళ్ళతో పరిశీలన జరపాలన్నారు,వీటి నిర్మూలనకు ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలు కృషి సల్పుతున్నప్పటికీ మెరుగైన ఫలితాలు పై మరింత సమర శంఖం పురించాల్సి ఉందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వీటి నివారణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలు, సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులతో సదస్సులు, సమావేశాలు, సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల్లో మాదక

అందుబాటులోకి
యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ ఫండ్'

విశాలాంధ్ర- విశాఖ సిటీ: భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ కొత్తగా యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ పేరిట న్యూ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలియజేయడానికి సంతోషిస్తోంది. నిఫ్టీ 500 టోటల్ రిటర్న్ ఇండెక్స్ పనితీరును అనుకరించడం, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో లిస్టయిన భారతదేశపు టాప్ 500 కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని మదుపర్లకు అందించడం ఈ ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్ లక్ష్యం. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2024 జూన్ 26న ప్రారంభమై 2024 జూలై 09న ముగుస్తుంది. కార్తీక్ కుమార్ సచిన్ రేలేకర్ ఈ ఫండ్‌ను నిర్వహిస్తారు. అంతర్జాతీయంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. 2027 నాటికి మూడో అతి పెద్ద ఎకానమీగా అవతరించే అవకాశాలు ఉన్నాయి. విస్తృత శ్రేణి కంపెనీల పని తీరు ద్వారా ఈ వృద్ధి గాథలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఇన్వెస్టర్లకు భారతీయ ఈక్విటీ మార్కెట్లో డైవర్సిఫికేషన్ ప్రయోజనాలు అందించాలని నిఫ్టీ 500 ఇండెక్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దానికి అనుగుణంగా, ట్రాకింగ్ ఎర్రర్‌లకు లోబడి నిఫ్టీ 500 ఇండెక్స్ టోటల్ రిటర్నులకు దాదాపు సరిసమానంగా ఉండేలా, వ్యయాలకు ముందు రాబడులను అందించాలని యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ ఫండ్ లక్ష్యంగా పెట్టుకుంది. కాబట్టి ఈ వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే ఇన్వెస్టర్లు ఈ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టడాన్ని పరిశీలించవచ్చు. "ఎల్లవేళలా ఇన్వెస్టర్లకు వినూత్నమైన మరియు అత్యంత నాణ్యమైన పెట్టుబడి సొల్యూషన్స్ అందించాలనేది యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ లక్ష్యం. యాక్సిస్ నిఫ్టీ 500 ఇండెక్స్ ఫండ్ అనేది, వివిధ భారతీయ కంపెనీల వృద్ధి గాథలో పాలుపంచుకునేందుకు ఇన్వెస్టర్లకు ఒక సరళతరమైన, సమర్థమంతమైన మార్గాన్ని అందించేలా రూపొందించబడిన ఒక సరళమైన ప్యాసివ్ ఫండ్. విస్తృతమైన విధానం, నిలకడగా దీర్ఘకాలికంగా మంచి రాబడులను ఇచ్చే సామర్థ్యాలు కలిగి ఉండటం కారణంగా దీర్ఘకాలంలో సంపద సృష్టికి ఒక పటిష్టమైన సాధనంగా ఈ ఫండ్ నిలవగలదని మేము విశ్వసిస్తున్నామని చెప్పారు.

వైఆర్జీ కేర్ సునీతి సోలమన్ మెమోరియల్
సింపోజియం నిర్వహణ

విశాలాంధ్ర- విశాఖ సిటీ: వైఆర్ గైతోండే మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైఆర్జిఎంఈఆర్ఎఫ్) యొక్క యూనిట్ అయిన వై ఆర్ జీకేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంను నిర్వహించనున్నట్టు వైఆర్జిఎంఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోలమన్ ప్రకటించారు. ఈ సింపోజియం పద్మశ్రీ డాక్టర్ సునీతి సోలమన్, వైఆర్జిఎంఈఆర్ఎఫ్ వ్యవస్థాపక ధర్మకర్త ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన సేవలకు స్మారక చిహ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఈవెంట్ విశిష్ట అతిథులు, సహకారులు, కమ్యూనిటీ నాయకులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఆమె జీవితాన్ని జరుపుకోవడానికి ప్రజారోగ్య పరిశోధనలో ప్రస్తుత పురోగతుల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంలో జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ (జి హెచ్ యు)లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగొరీ లూకాస్, గుప్తా-క్లిన్స్కీ ఇండియా ఇన్‌స్టిట్యూట్ కో-చైర్ డాక్టర్ అమిత గుప్తా ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తారన్నారు. భారతదేశానికి ఇన్స్టిట్యూట్ యొక్క నిబద్ధత. దీని తర్వాత కోవిడ్-19 నుండి పాఠాలపై ప్యానెల్ చర్చ జరుగుతుంది, ఇక్కడ జిహెచ్యూ, అబాట్ లాబొరేటరీల నిపుణులు, క్లినికల్ ప్రోటోకాల్‌లను స్థాపించడం, సామాజికంగా దూరమైన ప్రపంచంలో పరిశోధనలు చేయడం భవిష్యత్తులో వచ్చే అంటువ్యాధులకు సంబంధించిన డయాగ్నోస్టిక్‌లను అభివృద్ధి చేయడం వంటి కీలకమైన అంశాలను కవర్ చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం, దయచేసి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ వై ఆర్ జీ కేర్ డాట్ ఓఆర్జి ని సందర్శించాల్సిందిగా కోరారు.

రాంకీ అక్రమ చెరువును మూసివేయాలి

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని తానాం గ్రామానికి ఆనుకొని రాంకీ యాజమాన్యం అక్రమంగా తవ్విన చెరువుని తక్షణమే మూసివేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఆ చెరువు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో తానాం గ్రామస్థులు ఆందోళన చేశారు. రాంకీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం తవ్విన చెరువుపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ బెల్ట్ నిబంధనలను ఉల్లంఘించి తవ్వకాలు సాగించిన చెరువుని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాంకీ యాజమాన్యం నేటికీ ఆ చెరువును మూసి వేయకపోవడం అన్యాయమన్నారు. ఈ చెరువులోకి ఫార్మా రసాయన వ్యర్థ జలాలు చేరడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని, పశువులకు, మనుషులకి ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చెరువును మూసివేసి గ్రీన్ బెల్టుని అభివృద్ధి చేయాలని, కాలుష్యం నియంత్రించి తానాం గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోంగలి అప్పారావు, వర్రి భవాని, వి.కన్నంనాయుడు, వర్రి అప్పారావు, ఆర్. ఎర్రయ్యమ్మ, వి. సన్యాసి, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఆనందపురం: మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన సమీక్ష సమావేశం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని మండల పరిషత్ అధికారి ఎస్.అప్పలనాయుడు తెలిపారు. మండలంలో 26 పంచాయతీలలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు హాజరు కావాలన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బొడ్డవానిపాలెం గ్రామానికి చెందిన బత్తుల దివ్య తన కుమార్తె బత్తుల నికిత(13) అదృశ్యం అయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నికిత వెల్లంకి జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతుంది. ఈనెల 24న పాఠశాలకు వెళ్లి సాయంత్రానికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇంటి వద్దను చుట్టుపక్కల వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎస్సై శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కలశాలతో ఊరేగింపు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని బృందావనం దుర్గాలమ్మ చెట్టు వద్ద ఉన్న షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో భాగంగా బుధవారం కాగడ హారతి, వివిధ ఫల రసాలు, పంచామృతాలతో అభిషేకం, వివిధ నదుల నుంచి తెచ్చిన జలాలతో కూడిన 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. సహస్ర దీప అలంకరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు
ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీర్‌రప్ప

విశాలాంధ్ర - పియం పాలెం: యువత మత్తుపదార్థాల జోలికి వెళ్ళొద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జాయింట్ సిపి కె ఫకిరప్ప కోరారు. బుధవారం సాయంత్రం వైజాగ్ కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ డ్రగ్స్ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సెమినార్ లో జాయింట్ సిపి మాట్లాడుతూ విశాఖ చాలా అందమైన నగరమని, ఎంతో ప్రశాంతమైన వాతావరణంతో కూడుకున్నదని, ఇటీవల జరిగిన ఎన్నికలు కూడా ఎంతో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా విశాఖలో బైక్ రేసింగ్‌లు ఎక్కువ విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. బైక్ రేసింగ్ చేయడమే కాకుండా వాటిని వీడియోస్ తీసి సమాజికమధ్యమల్లో అప్లోడ్ చేస్తున్నారని, ఒక్క శనివారం రోజులలో సుమారు 80 నుంచి 90 బైక్ లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రశాంతమైన విశాఖ ఇలా ఎందుకు జరిగిందో అని ఆరా తీస్తే యువత గంజాయికి అలవాటు పడుతున్నారు అని తెలిసిందన్నారు. వంద రోజుల్లో విశాఖ జిల్లాలో గంజాయిని నిర్మించినడమే ప్రధాన లక్ష్యం గా పోలీసులు పని చేస్తున్నారన్నారు. డ్రగ్స్ రహిత విశాఖ నగరాన్ని మార్చడానికి మీ అందరి సహాయ సహకారాలు అవసరమని, ఆన్లైన్ లో కూడా ఎంతో ఈజీగా ఈ గంజాయిని అమ్మకాలు జరుపుతున్నారన్నారు. పెద్ద పెద్ద నగరాల్లో ఈ సిగరెట్స్ అనేవి అమ్మకాలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సిగరెట్స్ జిల్లాలో అమ్మతున్నారని తెలుసుకుని ఒక నలుగురు పై కేసులు కూడా నమోదు చేశాం అన్నారు. ఎవ్వరూ కూడా గంజాయికి అలవాటు పడొద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, మరి ముఖ్యంగా యువత సైబర్ నేరగాళ్ల మాయలో కూడా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా యుఎస్ స్కాం అని మార్కెట్ లోకి కొత్తగా వచ్చిందని, ఇది ఎక్కువగా బస్టాండ్ లో స్టేషన్లో ఎక్కువగా జరుగుతుందన్నారు. ఫ్రీ వైఫైలో కూడా ఎక్కువ స్కాం లు జరుగుతున్నాయని, ఆ ఫ్రీ వైఫై ద్వారా ఆన్లైన్ ట్రాంజక్షన్లు చేయొద్దు అన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో అందమైన అమ్మాయి ప్రొఫైల్ పిక్ తో ఒక రీక్వెస్ట్ నీ యాక్సెప్ట్ చేస్తే ఇంకా అంతేనని, కాంబోడియా నుంచి కూర్చుని ఇలాంటి స్కాం చేస్తున్న వారిని అక్కడనుంచి పట్టుకుని ఇక్కడికి తీసుకువచ్చాం అన్నారు.ఇలాంటి పెద్ద పెద్ద స్కాం లు అన్నీ ఇతర దేశాల్లో నుంచి చేస్తున్నారని, సోషల్ మీడియా తో చాలా జాగ్రత్త తో ఉండాలన్నారు. మీ పాత మొబైల్స్ అమ్మలి అనుకుంటే మీ మొబైల్ ను కనీసం 7 సార్లు అయిన ఫార్మెట్ చేయాలని, లేదంటే మళ్లీ మీ డేటాను రికవరి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ 1 లక్ష్మీనారాయణ, ఎడిషనల్ ఎస్పి ఎస్బిఐ బమ్మిడీ శ్రీనివాసరావు, ఏసీపీ సునీల్, పీఎం పాలెం సిఐ రామకృష్ణ తో పాటు పలువురు ఎస్సైలు, పోలీస్ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ నాశనం కోరే జిఓ 117ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - భీమిలి: విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, పల్లెలకు ప్రభుత్వ విద్యను దూరం చేసే ఆలోచనతో గత జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెంబర్ 117ను రద్దు చేసి ఆదుకోవాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని, రవాణ సదుపాయాలు లేని గ్రామాల్లో పిల్లలు కూడా ఉన్నతవిద్యను అవలంభిం చాలన్న లక్ష్యంతో ప్రతీ పల్లెకు కూడా ప్రాథమిక పాఠశాలలను గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసాయని గంటా నూకరాజు అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు ప్రాథమిక పాఠశాలలో ఉంటారు కాబట్టి వారి సౌకర్యార్థం ఇటువంటి సౌలభ్యం కల్పించారని చెప్పారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయని ఎవరూ కూడా ఈ పాఠశాలల జోలికి పోలేదని అన్నారు. కానీ గత సైకో ప్రభుత్వంలో పల్లెల ప్రజలు విద్యకు దూరంగా ఉండాలని అనుకున్నారో, వారు చదువుకుంటే పాలకులకు ఎక్కడ ఇబ్బందులు వస్తాయని బావించారో తెలియదు గాని తెరమీదకు జిఓ 117 ను తీసుకొని వచ్చారని అన్నారు. దీని కారణంగా పారశాలలో పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణంతో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారని అన్నారు. దీని కారణంగా దూరంగా ఉండే ఉన్నత పారశాలలకు పిల్లలు వెళ్ళవలసి వస్తుందని, ఇబ్బందులు ఉన్నాయని తల్లిదండ్రులు, విద్యా సంఘాలు ఎంత మొత్తుకున్నా జగన్ రెడ్డి సర్కార్ పెడచెవిన పెట్టిందని చెప్పారు. దీని కారణంగా పిల్లలు, తల్లిదండ్రులు చాలా వరకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది పిల్లలకు విలువలతో కూడిన విద్యను ఎయిడెడ్ పాఠశాలలు అందించాయని అన్నారు.

పేద, ధనిక అని తేడా లేకుండా ఎంతోమందికి ఆదర్శ పాఠశాలలుగా నిలిచాయని చెప్పారు. కానీ గత ప్రభుత్వ తుగ్లక్ చర్యలు కారణంగా ఎయిడెడ్ పాఠశాలలను మూసివేశారని, వాటి స్థానంలో ప్రైవేటుగా నడుపుకోవాలని అల్టీమేట్ జారీ చేశారని చెప్పారు.

ఇప్పుడు కొన్ని వేలమంది పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడిందని చెప్పారు. దయచేసి ఈ ప్రజా కూటమి ప్రభుత్వంలో పల్లెప్రజలకు మరియు ఎయిడెడ్ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు మంచి జరిగేవిధంగా ఆలోచన చేసి గత ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెంబర్ 117 రద్దుచేసి అండగా ఉండాలని మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ బాబుకి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.